# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 320, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 01 - ఫిబ్రవరి - 2025


## ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో స్పీకర్ చెప్పాలి: సుప్రీంకోర్టు




- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి పిటిషన్
- ఎమ్మెల్యేలపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదన్న కౌశిక్ రెడ్డి న్యాయవాది
- ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామన్న అసెంబ్లీ కార్యదర్శి న్యాయవాది
- తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

## రథ సప్తమి సందర్భంగా సిఫారసు లేఖల దర్శనాలు పూర్తిగా రద్దు: టీటీడీ



- ఫిబ్రవరి 4న రథసప్తమి
- 2 లక్షల మందికి పైగా భక్తులు తిరుమల వస్తారని అంచనా
- తిరుమలలో టీటీడీ పాలకమండలి సమావేశం

## హైదరాబాద్‌లో గులియన్ బారే సింద్రోమ్ కేసు




హైదరాబాద్ : దేశవ్యాప్తంగా గులియన్ బారే సింద్రోమ్ కేసులు నమోదు అవుతుండటంతో ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మహారాష్ట్రలోని పూణె జిల్లాలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో గులియన్-బారే సింద్రోమ్ తో బాధపడుతున్న 36 ఏళ్ల వ్యక్తి మరణించాడు. రాష్ట్రంలో అనుమానిత జీబీఎస్ వ్యాధితో మరణించిన వారి సంఖ్య మూడుకు చేరుకుంది.

## పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం...



- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చామన్న రాష్ట్రపతి
- భారత ఏఐ మిషన్ ను ప్రారంభించామని వెల్లడి
- 3 కోట్ల మందిని లక్ పతి దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న రాష్ట్రపతి

## ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది


న్యూఢిల్లీ : పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏదీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం




# ఉస్మానియా కొత్త ఆస్పత్రికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

### ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు ఇలా.. నవ శకం షురూ

- నూతన ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రి
- రోజూ 5 వేల మంది ఓపీ రోగులను చూసేలా వైద్యులు అందుబాటులోకి రానున్నారు



హైదరాబాద్ : : రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇతర మంత్రులతో కలిసి ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రి అఫ్జల్ గంజ్ లో ఉన్న విషయం అందరికీ తెలిసిందే.


# ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు: చంద్రబాబు

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్‌డీఏ కూటమి నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్న సీఎం
- ఎన్‌డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలని సూచన
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




అమరావతి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్‌డీఏ కూటమి భాగస్వామ్య నేతలకు చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్‌డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలని సూచించారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందన్నారు. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదని పేర్కొన్నారు.

## లోక్‌సభ ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన మంత్రి నిర్మలా సీతారామన్




- బడ్జెట్ కు ముందు ఆర్థిక సర్వేను ఉభయసభల ముందు ప్రవేశపెట్టడం ఆనవాయితీ
- మొదట 1950-51 సంవత్సరం నుంచి బడ్జెట్‌తో పాటే ఆర్థిక సర్వే
- 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ఆర్థిక సర్వే ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలు

## కాంగ్రెస్ పార్టీది బురద రాజకీయం: 'నీళ్లు-నిజాలు' రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత



- మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా గోదావరి వరదను తట్టుకుందన్న కవిత
- కేసీఆర్ పూర్తి చేసిన ప్రాజెక్టుల్లోని మిగిలిన పనులను పూర్తి చేయాలని హితవు
- కేసీఆర్‌ను శత్రువులా భావించవద్దని రేవంత్ రెడ్డికి హితవు

## రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ కామెంట్... బీజేపీ ఆగ్రహం



- ప్రసంగం చివరికి వచ్చేసరికి రాష్ట్రపతి అలసిపోయారన్న సోనియా గాంధీ
- సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన బీజేపీ ఎంపీ
- రాష్ట్రపతిని ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న ఎంపీ

## మేం రాగానే అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు పెంచాం



- మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం
- బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని వెల్లడి
- అధికారంలోకి వచ్చిన 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్న సీఎం

హైదరాబాద్ : తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారు..

### నేను కొడితే మామూలుగా ఉండదు: రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్

- మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్న కేసీఆర్
- రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని విమర్శ
- ఎవడో చెప్పిన మాటలు విని ప్రజలు ఓటేశారని వ్యాఖ్య



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని..

## వార్డు సమస్యలను పరిష్కరిస్తా : కమిషనర్ యోగేష్ నాయక్



శంకర్పల్లి, శుభోదయం ప్రతినిధి: చిన్న శంకర్‌పల్లి వార్డు సమస్యలను పరిష్కరిస్తానని శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ అన్నారు. ఈరోజు మున్సిపల్ బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వన్నెపాగ విజయ్ కుమార్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్, కమిషనర్ యోగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల 5వ తరగతి ప్రవేశాలకు నేడే ఆఖరి రోజు




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందించడానికి వారిలో నైపుణ్యాలను వెలికి తీయాలని లక్ష్యంతో వెనుకబడిన తరగతుల గురుకులలను నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి తేదీ 1-03-2025 తో ముగుస్తున్నందున దరఖాస్తు చేసుకొని వారు చేసుకోగలరని మనవి మరియు 6,7,8,9. తరగతులలోని ఖాళీ స్థానాలకు కూడా దరఖాస్తులకు చివరి తేదీ. కనుక గౌరవ తల్లిదండ్రులు గమనించగలరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీర్కూర్ మహాత్మా జ్యోతిభా పులే గురుకుల పాఠశాల (బాలుర) ప్రిన్సిపాల్ శివకుమార్ తెలియచేశారు.

## : ఇసుక వేలం



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఇటీవల అక్రమంగా ట్రాక్టర్ ల సహాయంతో పలు వాహనాల సహాయంతో తరలిస్తున్న ఇసుకను పట్టుకున్న అధికారులు. వాటిని తహసిల్దార్ కార్యాలయానికి తరలించిన అధికారులు. తహసిల్దార్ కార్యాలయంలో 10 ట్రాక్టర్ ల ఇసుక డంపును ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 12 గంటలకు వేలం వేయనున్నట్లు నస్రుల్లాబాద్ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## నంది విగ్రహానికి భూమి పూజ చేసిన రుస్తుం మౌనిక నవీన్ రావు దంపతులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో శ్రీ అంబరీశ్వర స్వామి దేవాలయం రహదారి వద్ద తోరణం మరియు నంది విగ్రహానికి భూమి పూజ చేసిన రుస్తుం మౌనిక నవీన్ రావు దంపతులు మరియు ధ్వజస్తంభం, విగ్రహ దాత సంగెం రాజమణిరాములు . నవగ్రహ భూమి పూజ విగ్రదాత మొదేగం రామ్ రెడ్డి విగ్రదాతలుగా ఉన్నారు. భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ముందుగా నంది విగ్రహం కు రుస్తుం మౌనిక నవీన్ రావు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా రుస్తుం మౌనిక నవీన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా అంబరీశ్వర స్వామి ఆలయం నిర్మించబడుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మరియు స్వాములు భూంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశు పోషకులకు బహుమతులు



పాపన్నపేట, మండలం రిపోర్టర్ - రవి (శుభోదయం న్యూస్) జనవరి 31: లక్ష్మీ నగర్ గ్రామంలో జిల్లా పశు ఘనభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈపశు వైద్య శిబిరంలో 21 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు,23 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం,11 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించడం జరిగింది. పాడి రైతుల పశువులకు పాల పోటీలు నిర్వహించి అత్యధికంగా పాల ఉత్పత్తి సాధించిన పశువుల యజమానులకు ప్రోత్సాహకంగా బహుమతులుగా పాల సేకరణకు బకెట్స్,కాల్షియం టానిక్స్,మినరల్ మిక్సర్ ను అందజేశారు. ఈసందర్భంగా పాపన్నపేట పశు వైద్య అధికారి డాక్టర్ సౌమ్య,కొడపాక పశువైద్యాధికారి ప్రవీణ్ మాట్లాడారు. పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల ఎద లక్షణాలు గుర్తించి చుడి కట్టే విధంగా చూడాలని సూచించారు. లేగ దూడల్లో నటల నివారణ మందులు తాగించడం వల్ల లేగ దూడలు ఎదుగుతాయన్నారు. గోపాల మిత్రుల ద్వారా ఏద సూది వేయించడం వలన మేలు జాతి దూడలు జన్మిస్తాయని పశు గణాభివృద్ధి నందు నూతన సాంకేతికను తక్కువ



ఖర్చుతో రైతు ముంగిట చేర్చి 90 శాతం మేలు జాతి ఆడ దూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంచడానికి తక్కువ సమయంలో గ్రామాలు మేలు జాతి పశువుల అభివృద్ధి చేయడం లింగ నిర్ధారణ వీరి నాలిక వినియోగం వలన 90 శాతం కంటే మేలు జాతి ఆడ దూడలు మందలో ఆవు గేద సంఖ్య పెరిగి పోషణ మరో లాభ సాటి మారుతుంది. రైతులు గేద జాతిలో ముర్రా ఆవు జాతిలో సాయివాల్య,హెచ్ఎఫ్,జెర్సీ ఉన్నాయి. ఒక లింగ ఎదలో లింగ నిర్ధారణ కృత్రిమ గర్భదాన చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండుసార్లు చెల్లించిన వాట ధనం రూపాయలు 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది. లక్ష్మీ నగర్ గ్రామంలో పాడి రైతులు పాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సతీష్ కుమార్,సలావుద్దీన్ శివాజీ సురేష్ మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి,గోపాల మిత్రులు సరిపోద్దిన్,బాలరాజ్ సిబ్బంది ఆడియప్పా,పాడి రైతులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారు పేర్లు డిపెండెంట్ల ఉద్యమానికి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ మద్దతు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): సింగరేణి లో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయాలని, మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు స్వంత పేరు తో ప్రత్యేక కేసుగా పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలు ఇవ్వాలని దాదాపు 500మందికి పైగ కార్మికుల పిల్లలు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంపట్టించుకోకపోవడం దురదృష్టకరం అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతుమారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు ఏ ఉద్యమం చేసిన వారికి మా పూర్తి మద్దతు ఉంటుందన్నారు. సింగరేణిలో గత నలబై ఏళ్ళ క్రితం బొగ్గు గనుల్లో ప్రతి రోజు గని ప్రమాదాలు జరిగి ఎంతో మంది కార్మికులు తమ ప్రాణాలను కోల్పోతున్న తరుణం లో ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా అసలు వ్యక్తులు బాయిపని చేసేందుకు భయపడితే వారి పేరు పై ఇతరులు ముందుకు వచ్చి ప్రాణాలను లెక్కచేయకుండా అసలు వ్యక్తుల యొక్క ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా ఉద్యోగాలు పోందారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వీరంతా సింగరేణి లో ముప్పై నుంచి నలబై ఏళ్ళ పాటు తమ ప్రాణాలను లెక్కచేయకుండా మారుపేర్ల పై సింగరేణి అభివృద్ధి కోసం పాటుపడ్డారని ఆయన పేర్కొన్నారు. మారుపేరు కల్గిన కార్మికులు తమ ఆరోగ్యాలు బాగా లేనందున వారు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకుంటే మెడికల్ ఇన్వాలిడేషన్ ఐనారని, కొంత మంది మరణించారని ఆయన పేర్కొన్నారు. అటువంటి వారికి వారి పిల్లలకు కారుణ్యం కింద ఉద్యోగాలు ఇవ్వాల్సిన యాజమాన్యం వారికి న్యాయం చేయకుండా రిటైర్డ్ ఉద్యోగులను దొంగలు గా చూడడం, విజిలెన్స్ పేరుతో వారి పిల్లలను అనేక ఇబ్బందులకు గురి చేయడాన్ని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం మారుపేరు కల్గిన కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇట్టిసమస్యను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెసు పార్టీ కి అధికంగా ఎమ్మెల్యే స్థానాల్లో గెలిపించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిసంవత్సరం గడిచిన ఇంత వరకు సింగరేణి లో మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ ల సమస్యను పరిష్కరించడం లో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్లు తమ సమస్యల్ని అధికారులకు తెలియజేస్తామంటే అరెస్టులు చేసి వారిని బయభ్రాంతులకు గురి చేయడం సబబు కాదన్నారు ఇప్పటికైనా కోల్ బెల్ట్ శాసన సభ్యులు స్పందించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి సింగరేణి లో మారు పేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ల కు మద్దతు తెలిపి వారితో కలిసి ఆందోళన కార్యక్రమాలతో పాటు కోల్ బెల్ట్ ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 500 కుటుంబాలకు పైగా ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నరని, వీరేమీ అక్రమ విధానాల్లో ఉద్యోగాలు ఇప్పించాలని కోరడం లేదన్నారు. వారసత్వంగా రావాల్సిన ఉద్యోగాలు కేటాయించాలని కోరుతున్నా సింగరేణి యాజమాన్యం కు మనస్సు కరగడంలేదు. పాలకులు మారుతున్నా ఇచ్చిన హామీని నెరవేర్చాలన్న ఆలోచన రాకపోవడంతో వందలాది కుటుంబాలు ఆవేదనలో మగ్గుతున్నారన్నారు. ప్రభుత్వం తలుచుకుంటే ఈ ఒక్క నిర్ణయంతో 500 పైగా ఉద్యోగాలు వస్తాయి కదా అని వారన్నారు. మెడికల్ ఇన్‌వాలిడ్ అయి ఏళ్లు గడుస్తున్నా వారసులకు ఉద్యోగాలు ఇచ్చే సమయంలో కొర్రీలు పెట్టటం సరికాదని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అలియాస్ పేర్ల కారణంగా ఉద్యోగాలకు నోచుకుని వారు సింగరేణి వ్యాప్తంగా 500 మంది కి పైగా ఉంటారని, అయితే, చిన్నచిన్న కారణాలతో వీరి నియామకాలకు నివేదిక ఇవ్వడంలో విజిలెన్స్ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు, ఫలితంగా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతుండగా.. ఈ జాప్యంతో కొందరు పిల్లలకు కుదిరిన పెళ్లిళ్లు సైతం నిలిచిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన చెందారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద పరిష్కరిస్తే 500 మందికి పైగా కుటుంబాల్లో వెలుగు నిండుతాయనే విషయాన్ని యజమాన్యం గుర్తించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలుపరిష్కరించే ఐఆర్‌పీఎం,వెల్ఫేర్ వింగ్‌లతో సమీక్షిస్తే ఇలాంటి కార్మికుల సమస్య పరిష్కరించొచ్చని అయినా విచారణనువిజిలెన్స్‌కు ఇవ్వడం సరికాదని,మెడికల్ అన్‌ఫిట్ అయిన నాటి నుంచి కార్మికుడికి సగం జీతం ఇవ్వాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అలియాస్ అంశాన్ని త్వరగా పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని దినేష్ హెచ్చరించారు.

## రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసి దళిత కుటుంబాల్లో వెలుగులు నింపండి..



ములుగు జిల్లా (శుభోదయం న్యూస్) : కలెక్టర్ ని కలిసిన ములుగు జిల్లా మరియు తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి నాయకులు గత ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు మొదటి విడత లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగిన దళిత బంధు నిధులను వారి అకౌంట్లో జమ జమ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అలాగే రెండో విడత దళిత బంధు లబ్ధిదారులుగా ఎంపికైన వారికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని దళితుల జీవితాలలో వెలుగు నింపాలని దళిత బంధు నిధులను విడుదల చేసి దళితల కుటుంబాన్ని ఆదుకోవాలని న్యాయం చేకూర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి తరపున విన్నవించుకుంటున్నాము శుక్రవారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ ని కలిసి రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల మాకు మంజూరు అయిన నిధులను మా యొక్క అకౌంట్లో జమ చేయాలని కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగింది దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆ యొక్క నిధులు నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిట్టమల్ల సమ్మయ్య కావేరి చిన్నికృష్ణ కవంపల్లి బాబు దర్శనాల సంజీవ జనగాం రవి కాళ్ళ రామకృష్ణ మాదరి రాంబాబు కర్నే ఓంకారు లేగల రవి దేపాక శ్రీరాములు వివిధ మండలాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలసి రామగుండం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగలరని కోరిన రామగుండం ఎమ్మెల్యేమక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండంలో అమలు చేస్తున్న విధానం గురించి మరియు పెండింగ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించరని ఎమ్మెల్యే తెలిపారు,రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇలా రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికిరామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.

## నేటితో ముగియనున్న అల్లమ ప్రభు జాతర



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ): కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొమ్మందేవ్ పల్లి గ్రామం లో కొండపై ఉన్న అల్లమా ప్రభు ఆలయ మహోత్సవాలను నేటితో ముగియనున్నాయి. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అల్లామ ప్రభు అని భక్తుల నమ్మకం. మానవాళికి మార్గదర్శనం చూసేందుకే శివ పరమాత్ముడి అంశంతో భువిపై జన్మించాడని విశ్వాసం. అమావాస్య రోజు అగ్ని గుండం, కొండ కింద అన్నదానం,జాతర మహోత్సవం, రథోత్సవం నిర్వహించారు. నేడు కుస్తీ కుస్తీ పోటీలు నిర్వహించారు . అంగరంగ వైభోగంగా నిర్వహించిన ఈ జాతర నేటితో ముగియనున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ జాతర కు ఉమ్మడి జిల్లా భక్తులే కాకుండా పక్క రాష్ట్రాల నుండి అనేక మంది భక్తులు వస్తారు.

## శంకర్ పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా సి ఎల్లయ్య.....



ప్రతినిధి శంకర్పల్లి (శుభోదయం న్యూస్) : శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ భవనంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు, శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన శంకర్పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శంకర్ పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షునిగా మోకిలా గ్రామ పంచాయతీ కార్యదర్శి, సి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి సి ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శుల యొక్క సమస్యలు తీర్చడానికి ముందుంటానని ఆయన తెలిపారు. నన్ను పంచాయతీ సెక్రటరీ సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నటువంటి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కి, శంకర్పల్లి మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పంచాయతీ సెక్రటరీలకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీల సంఘ అధ్యక్షుడు సి ఎల్లయ్య, కార్యదర్శి శరణ్, ట్రెజరర్ ప్రమీల, ఉపాధ్యక్షులు సి సుదర్శన్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, రియాజ్, రమ్య, దివ్య, పుష్పలత, తిమ్మారెడ్డి,మహేందర్ రెడ్డి,నవీన్,హమీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నరహరి కుటుంబాన్నిపరామర్శించిన నాగుర్ల




సంగెం: (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో కందకట్ల నరహరి తల్లి కందకట్ల లక్ష్మి మరణించి నది. వారి కుటుంబ సభ్యులు కుమారులు వెంకటేశ్వర్లు,నరహరి,సంపత్ లను రాష్ట్ర మాజీ రైతు విమోచన సంఘం అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించినారు. వీరితో పాటు మోర్తాల చందర్ రావు రాష్ట్ర రైతు సంఘం నాయకులు,జండా రాజేష్ ,నరసింగరావు రాష్ట్ర అరె సంఘం నాయకులు పరామర్శించారు.




## శాంతి నిలయం బాలికల గృహంను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ ఎం ఉషశ్రీ

### పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఎం ఉషశ్రీ శాంతి నిలయం బాలికల గృహాన్ని తనిఖీ చేసి వసతులు ఏర్పాట్లు భోజనం డార్మెటరీ బాత్రూంలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా పిల్లలకి సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి ,అడ్వకేట్ రోసి, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్చార్జి బాలగోని సాయి దీప్, పారా లీగల్ వాలంటీర్స్ శ్రీశైలం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## : వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు.



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం ఐ బి కాలనీ లోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు



నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సిబ్బంది శ్రీకాంత్ , శ్రావణ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సీఎంపి ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని ఆర్ జి 3 జి ఎం ఆఫీస్ ముందు ధర్నా



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): కాంట్రాక్ట్ కార్మికుల కు పెనాల్టీ వేయడానికి నిరసిస్తూ సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ తో ఐఎఫ్టియు ఆర్ జి 3 జి ఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది కాంట్రాక్ట్ కార్మికులు ఒక్కరోజు డ్యూటీకి రాకపోతే గైరాజర్ పేరిట సింగరేణి యాజమాన్యం కార్మికుని వేతనము నుండి 720 రూపాయలు పెనాల్టీ పేరిట రికవరీ చేయడానికి నిరసిస్తూ ధర్నా చేశారు అదేవిధంగా పెనాల్టీల వల్ల కాంట్రాక్టర్స్ టెండర్స్ లో పాల్గొనలేక పోవడం వల్ల ఓసిపి వన్ ఓసిపి టు లో కార్మికులు రోడ్డు పాలయ్యారు ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని ధర్నా సందర్భంగా జిఎం గారి దృష్టికి తీసుకెళ్లడం




జరిగింది అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాల నుండి రికవరీ చేయబడ్డ సీఎం పీఎఫ్ లెక్కలను నేటికీ కార్మికులకు చిట్టీల రూపంగా ఇవ్వకపోవడం కూడా కార్మికులు ఆందోళన చెందుతూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నారు ధర్నా అనంతరం ఆర్ జి త్రీ జి ఎం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్ రాష్ట్ర నాయకులు పి రమేష్ డివిజన్ నాయకులు జి నర్సయ్య పీ మొండయ్య జి లింగయ్య ఎం ఓదేలు కనక లక్ష్మి శ్యామల ఈ లక్ష్మి ఎన్ సత్తి ఆర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ విట్టల్ కు పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : సిబిఐటిలోని ఎమ్ సి ఎ విభాగంలో అటెండర్ గా గత 32 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహించిన ఎన్. విట్టల్ గారి పదవి విరమణను పురస్కరించుకుని, కళాశాల ప్రాంగణంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు హాజరై, విట్టల్ గారి విశేష సేవలను కొనియాడారు. విట్టల్ గారు కళాశాలలో మూడు దశాబ్దాల పాటు పనిచేస్తూ, విద్యార్థులకు మరియు సిబ్బందికి నిస్వార్థ సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనతో తమ అనుభవాలను పంచుకుని, ఆయన అంకితభావాన్ని ప్రశంసించారు. ఎమ్ సి ఎ విభాగాధిపతి డాక్టర్ బి ఇందిర ఈ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ ఎన్. విట్టల్ గారి సేవలను ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఆమె మాట్లాడుతూ, “విట్టల్ గారు సి బి ఐ టి లో అనేక సంవత్సరాలుగా నిబద్ధతతో సేవలు అందించారు. విద్యార్థులకు, అధ్యాపకులకు, మరియు సిబ్బందికి తోడుగా ఉండి, ప్రతిఒక్కరితో సౌహార్ధతతో మెలుగుతూ విశేష సేవలందించారు. ఆయన అంకితభావం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుంది” అని అన్నారుసీనియర్ స్టాఫ్ మెంబర్ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ శ్రీ ఎన్. విట్టల్ గారి సేవలను కొనియాడుతూ, “విట్టల్ గారు కళాశాలలో దీర్ఘకాలంగా ఎంతో నిబద్ధతతో పనిచేశారు. ఆయన విధులకు అంకితభావంతో సేవలు అందించడంతోపాటు, సిబ్బంది మరియు విద్యార్థులతో సత్సంబంధాలను కొనసాగించారు. ఆయన్ను పదవి విరమణ సందర్భంగా సన్మానించడం మాకు గర్వకారణం” అని పేర్కొన్నారు.కళాశాల గ్రంధాలయాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు ప్రసంగిస్తూ శ్రీ ఎన్. విట్టల్ గారి నిరంతర సేవలను ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ, “విట్టల్ గారు అనేక సంవత్సరాలుగా కళాశాలలో అంకితభావంతో విధులు నిర్వహించారు. ఆయన విధేయత, సమయపాలన, మరియు సహాయస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయి. విద్యార్థులకు, అధ్యాపకులకు, మరియు సిబ్బందికి ఎప్పుడూ సహాయంగా ఉండే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.” అని అన్నారు.బోధనేతర సిబ్బంది శ్రీ మోహన్ ప్రసంగిస్తూ శ్రీ ఎన్. విట్టల్ గారి సేవలను ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఆయన మాట్లాడుతూ, “విట్టల్ గారు కళాశాలలో లో నిబద్ధతతో మరియు సహనంతో సేవలందించారు. ఆయన ప్రతి ఒక్కరితో వినయంగా మెలిగి, సహాయసహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందుండేవారు. ఆయన సేవలు సిబ్బంది మరియు విద్యార్థులకు ఎంతో విలువైనవి.” అని పేర్కొన్నారు.ఇతర సిబ్బంది డాక్టర్ ఎమ్ రాంచందర్, రాంచంద్రయ్య, వెంకటేష్, కృష్ణ , మరియు వి కొండల్ రెడ్డి తమ మధుర జ్ఞాపకాలు పంచుకున్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో శ్రీ పి కృష్ణ ప్రసాద్, శ్రీ శ్రీనివాస్, శ్రీ పి రాంబాబు, శ్రీమతి ప్రవీణ , డాక్టర్ వనిత, డాక్టర్ వై రామ దేవి , డాక్టర్ విజయలక్ష్మి మరియు వివిధ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగూరి రాజేందర్ రెడ్డికి ఘనంగా పదవి విరమణ మహోత్సవం




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : సిబిఐటిలో గత 30 సంవత్సరాలుగా ఈ సి ఈ విభాగంలో పనిచేస్తున్న శ్రీ వంగూరి రాజేందర్ రెడ్డి పదవి విరమణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, వివిధ విభాగాధిపతులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.వంగూరి రాజేందర్ రెడ్డి తన విద్యా సేవా ప్రయాణంలో అనేక కీలక భాద్యతలు నిర్వహించారు. విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, పరిశోధనలో తన వంతు ప్రోత్సహిస్తూ, కళాశాల అభివృద్ధిలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనతో తమ అనుభవాలను పంచుకుని, ఆయన అచంచలమైన కృషిని కొనియాడారు. సిబిఐటి తరపున ఆయనకు సన్మానం చేయబడింది.ఈ కార్యక్రమంలో ఈ సి ఈ విభాగాధిపతి డాక్టర్ కె వసంత్ మరియు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా నాయిని వెంకటస్వామి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా నాయిని వెంకట స్వామి భాద్యతలు స్వీకరించారు. డోర్నకల్ మునిసిపల్ కమీషనర్ గా పని చేస్తున్న ఆయనను రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటి కమీషనర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సకినాల శివ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన....

### బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



మోత్కూరు మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామలో సకినాల శివ కుమార్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, మాజీ సర్పంచులు బత్తిని తిరుమలేష్, బత్తిని హనుమంతు, బత్తిని మహేష్,పొన్నె బోయిన అంజయ్య, లోతుకుంట మచ్చగిరి,నల్లబోగుల సతీష్, పొన్నెబోయిన మచ్చ గిరి, బోటిక ధనంజయ్, బత్తిని ప్రభుకర్, లోతుకుంట అజయ్,పొన్నె బోయిన జనార్ధన్, బత్తిని రామలింగయ్య,వడ్డేపల్లి యాదగిరి, బత్తిని మురళి,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన సోమిరెడ్డి



మోత్కూర్, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూర్ణచందర్ రావు, మోత్కూర్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.సమీర్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, కనకయ్య పాల్గొన్నారు.

## బీసీ నాయి బ్రాహ్మణ కులాన్ని అవమానకరంగా మాట్లాడిన కొల్లు రవీంద్ర బాబు యావత్ నాయి బ్రాహ్మణ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి..

### బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ



విజయవాడ, శుభోదయం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భాగము నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నటువంటి నాయి బ్రాహ్మణులను వారికి కులానికి సంబంధించిన ఫెడరేషన్ చైర్మన్ పదవులు తప్ప ఇప్పటివరకు అంటే 40 సంవత్సరాలు చరిత్రలో ఒక ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వని తెలుగుదేశం పార్టీ ఈ రోజున రాజకీయంగా ఎదుగుతూ చిన్న చిన్న పదవులకే పరిమితం చేస్తున్నప్పటికీ నాయి బ్రాహ్మణ జాతి ఇప్పటికి తెలుగుదేశం పార్టీని అభిమానిస్తూ అధికారంలోకి తీసుకొస్తున్నారు, బీసీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర బాబు గారు, తోటి నాయి బ్రాహ్మణ బీసీలు ఎప్పటినుంచో మనకు అండదండలుగా ఉంటున్నారని మరిచి కార్యక్రమాల్లో ఏదో చిన్న పొరపాట్లు జరిగితే ఇంటర్నల్ గా చర్చించుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి దృష్టికి, అధిష్టానం దృష్టికి, తీసుకెళ్తానని బెదిరింపు ద్వారంతో మాట్లాడటం మంచి పద్ధతి కాదు.ప్రభుత్వం వేరు, పార్టీ వేరు మీరు పార్టీ మనిషిగా మాట్లాడుతున్నట్టు ఉంది గాని ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతున్నట్టు లేదు మీరు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు ఏం మాట్లాడారో ఒకసారి గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మంత్రికి తెలియజేస్తున్నాము. అంతేకాకుండా ఈనెల 28వ తారీకు జరిగినటువంటి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం యావత్ నాయి బ్రాహ్మణ జాతిలో ఉన్నటువంటి పెద్దలను ,ముఖ్యలను ముఖ్య అతిథులుగా పిలిచి చేసుకునే కార్యక్రమాన్ని మీరు చిన్న చూపుతో చులకన చేసి మాట్లాడటం ఏం బాగాలేదు మరి ఎస్పీ రవీంద్ర బాబు గురించి మాట్లాడాలంటే ఎస్పీ రవీంద్ర బాబు చిన్న కులాలు అంటే ఆయనకు ఎంతో ప్రేమ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎవరు వెళ్లినా కూడా ప్రేమతో పలకరించి పనిచేసే వ్యక్తి అటువంటి వ్యక్తి గురించి మీరు మాట్లాడటం చాలా బాధాకరమైన విషయం అంతేకాకుండా ఇప్పుడు మీ పార్టీలు ఎవరు అధికారంలో ఉంటే గత అధికార పార్టీలో ఉన్నటువంటి చిన్న చిన్న కులాల వారి నాయకుల మీద మరియు అధికారుల మీద అధికారంలోకి వచ్చిన పార్టీలు చిన్నచిన్న కులాల్ని ఇబ్బంది పెడతాం టార్గెట్ చేసి వారి మీద కేసులు బనాయించటం 2014 నుంచి చూస్తూనే ఉన్నాం.ఇదంతా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు చూస్తూనే ఉన్నారు వారికి పూర్తి అవగాహన వచ్చిన తర్వాత తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని తెలియజేస్తూ, మరి ఏదేమైనాప్పటికీ చిన్న చిన్న పదవులకే పరిమితం చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నటువంటినాయి బ్రాహ్మణ జాతికి కొల్లు రవీంద్ర బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణ పెద్దలను కలుపుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి తెలుగుదేశం పార్టీలో పనిచేసినటువంటి నాయి బ్రాహ్మణులను బెదిరించిన ద్వారనపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరుగుతుంది.

## బహుజన యుద్ధనౌక గద్దర్ అన్న 77వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన... మహా బోధి విద్యాలయం డైరెక్టర్ వెన్నెల గద్దర్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):ప్రజా గాయకుడు బహుజన యుద్ధనౌక గద్దర్ అన్నను స్మరించుకుంటూ మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని మహా బోధి విద్యాలయంలో విద్యార్థులు తయారుచేసిన వస్తువులతో ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాబోధి విద్యాలయం డైరెక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆటపాట తో పాటు సాంస్కృతి కలలు విద్యార్థులకు,



కళాకారులకు చైతన్యం తెచ్చిన గద్దర్ను ఈరోజు ఈ విధంగా స్మరించుకోవటం చాలా స్ఫూర్తిదాయకంగా ఉందని ఆమె అన్నారు మహాబోధి విద్యాలయం 1992లో స్థాపించబడి పేద విద్యార్థులకు దేశ విదేశాల్లో పని చేసేందుకు వారి ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనిస్తుందని ఆమె అన్నారు ఈ సందర్భంగా కళాశాలలో చదివే విద్యార్థులు చేతి వృత్తుల ద్వారా తయారు చేసే వస్తువులను ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయటం సంతోషకరంగా ఉందన్నారు.

## భక్తి ప్రపత్తులతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా వర్ధిల్లుతున్న వాసవీ కన్యకా పరమేశ్వరి తన భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ,నగర సంకీర్తన, ఆర్యవైశ్య పతాకావిష్కరణ, గణపతి పూజ, వాసవీ మాతకు అభిషేకాలు, మహా మంగళహారతి, సాయంత్రం భగవద్గీత పారాయణం, పల్లకిలో అమ్మవారి ఊరేగింపు జరిపారు. ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చన, భజనలు, ప్రదక్షిణలు సేవలు చేశారు. అర్చకులు శ్రీష్ఠి సత్యనారాయణ శర్మ ఈ సందర్భంగా వాసవి మాత జీవిత చరిత్రను భక్తులకు వివరిస్తూ అహింసను నమ్మి, మత విశ్వాసాన్ని, స్త్రీల ఆత్మగౌరవాన్ని నిలిపేనందుకు తన బలిదానంతో వాసవీ కన్యకా పరమేశ్వరి శాశ్వతంగా చరిత్రలో నిలిచి, వైశ్యుల కీర్తిని విశ్వవ్యాప్తం చేసిందన్నారు. ఆలయ పూజారి శ్రీష్ఠి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించగా, ఏర్పాట్లను కమిటీ ఛైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షించారు. వేడుకను పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళలు తమ ఇంటి ముఖద్వారాలకు మామిడి తోరణాలు కట్టి,వాకిళ్ల ముందు రంగులతో ముగ్గులు వేసి ఇళ్లను అలంకరించారు.

## సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతి పత్రం అందజేసిన ఎస్ఎంసి ఛైర్మన్ గాజులవర్తి సౌజన్య



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):వలేటివారిపాలెం మండలం లోని పోలినేని పాలెం గ్రామం ఎస్సీ మాదిగ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, పోలినేని పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయాలని ఎస్ఎంసి ఛైర్మన్ గాజులవర్తి సౌజన్య అన్నారు.ఈ మేరకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి ఛైర్మన్ సౌజన్య మాట్లాడుతూ.. పోలినేని పాలెం ఎస్సీ మాదిగ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను పోలినేనిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో విలీనం చేసే ప్రక్రియను తక్షణం నిలుపుదల చేయాలని ఆమె కోరారు. ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేయటం వలన చిన్నపిల్లలు అక్కడికి వెళ్ళడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, వర్షాకాలంలో వాగును దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మధ్యలో స్మశానం కూడా ఉందని,రోడ్డు ప్రక్కనే శవాలను కూడా తగలబెడుతుంటారని, చిన్నపిల్లలు భయాందోళనకు గురయ్యే అవకాశం ఉందని, దళిత బిడ్డలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం స్కూలు వెనుక ఉన్న ఎస్టీ కాలనీ నుండి ఎస్సీ మాదిగ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు 10 మంది ఎస్టి విద్యార్థులు వస్తుంటారని, నిరుపేద విద్యార్థులు పూర్తిగా చదువుకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని వాపోయారు. కూలి పనులు చేసుకుంటూ జీవించే దళితులు ఎస్సీ మాదిగ కాలనీ నుంచి గ్రామంలోకి వెళ్లి పిల్లలను సంరక్షించే పరిస్థితి తల్లిదండ్రులకు ఉండదన్నారు. తక్షణం ప్రభుత్వం వారు పునరాలోచించి ఎస్సీ మాదిగ కాలనీలోని స్కూలును ఇక్కడే కొనసాగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు.

## ఓట్ల వెంకటనారాయణ గుండెపోటుతో మృతి నివాళులర్పించిన డాక్టర్ మన్నే రవీంద్ర



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఓట్ల వెంకటనారాయణ శుక్రవారం నాడు తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుండెపోటుతో మరణించినాడు ఆయన ఆత్మకు శాంతి కలగాలని డాక్టర్ మన్నే రవీంద్ర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## టంగుటూరులో ముగిసిన లోకోస్ ఒరియన్ టేషన్ ప్రోగ్రాం!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- వెలుగు డి ఆర్ డి ఎ కొండేపి క్లస్టర్ ఆధ్వర్యంలో 2రోజుల విఓఎలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం టంగుటూరులోని హార్టికల్చర్ కలెక్షన్ సెంటర్ నందు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఎ పి డి తేళ్ళ రవికుమార్ ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాల బలోపేతానికి వివో ఏలు, సీసీలు తదితర అన్ని స్థాయిల్లో ఉన్న వారంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు గ్రూప్ సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ సంఘాలను బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా శ్రీనిధి బ్యాంకు లావాదేవీలు లోన్లు తీసుకునే గ్రూప్ సభ్యుల్లో లోన్ అవసరమైన వారిని గుర్తించి వారికి



సహకరించాలని తెలిపారు. గ్రూప్ సభ్యుల లావాదేవీలు గురించి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకునే విధంగా గ్రూప్ సభ్యులకు దిశా నిర్దేశం పర్యవేక్షణ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ బి ఎ పి ఎం బెజ్జం రమేష్ బాబు, డిపిఎం నరసింహారావు, ఏసి కళ్యాణ్ రావు పొన్నలూరు, కొండపి, మర్రిపూడి క్లస్టర్లకు సంబంధించిన ఏపి ఎంలు, సీసీలు, ఈవోఏలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆపద వేళ ఆపన్న హస్తం.. ముస్లిం యూత్ సొసైటీ



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీద పల్లె గ్రామానికి చెందిన మందుల, వీర సంధ్య అనే యువతి రక్తహీనత కారణంగా అనారోగ్య సమస్యతో యర్రగొండపాలెం



పట్టణ రవీంద్రంఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బి పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ వారిని సంప్రదించారు సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ వెంటనే స్పందించి ఆవుల అఖిల్ రెడ్డి అనే యువకుడి చేత బి పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి ప్రాణదానం చేశారు.రక్తదానం చేసిన ఆవుల అఖిల్ రెడ్డిని డాక్టర్ మన్నే రవీంద్ర అభినందించారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ మన్నే రవీంద్ర, డాక్టర్ షేక్ ఇస్మాయిల్, ఆవుల సత్యనారాయణ రెడ్డి, మందుల తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రజత ద్వారం ప్రారంభించిన ముక్కాల, రజత పాదుకలు ప్రారంభించిన యేల్చూరి

ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్):శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మ దినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం ఆలయ ఛైర్మన్

యేల్చూరి బాలకొండలరావు, పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### రజత ద్వారం ప్రారంభించిన ముక్కాల ద్వారకానాథ్

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పామూరు విచ్చేసిన నెల్లూరు మాజీ నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ పామూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన రజత ద్వారంను ప్రారంభించారు.

### రజత పాదుకులను ప్రారంభించిన యేల్చూరి

పామూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన రజత పాదుకులను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఛైర్మన్ యేల్చూరి బాలకొండలరావు ప్రారంభించారు.

### ముక్కాల ద్వారక నాథ్ ను సన్మానించిన ఆర్యవైశ్యులు

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పామూరు విచ్చేసిన నెల్లూరు మాజీ



నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారక నాథ్ ను పామూరు పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ ప్రముఖులు శాలువాలతో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధుని సత్యనారాయణ, కోటా నరసింహారావు, దర్శి సత్యనారాయణ, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, దర్శి మస్తాన్ రావు, గాదంశెట్టి గురునారాయణ, మెంటా నరసింహారావు, కారం శెట్టి నారాయణ, ఈనాడు గోపాల్, పలువురు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు, మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు రాయప్రోలు తులసీనాథ్, రాఘవ సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పై కార్యక్రమాలన్నీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.





## ప్రేమతో, బాధ్యతగా పనిచేయండి : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): తల్లి లాంటి బాధ్యత మీది...బాధ్యతగా పని చేసి మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో 6 మండలాల పీహెచ్ సి వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలతో సమావేశమయ్యారు.కనిగిరి ప్రభుత్వాసుపత్రి



వైద్యులు లేక సౌకర్యాలు లేక కునారిల్లుతున్న దశ నుంచి దాతల సహకారంతో కార్పొరేట్ తరహా హాస్పిటల్ గా రూపుదిద్దాం.రాష్ట్రంలోనే మొదటగా కంగారు మదర్ కేర్(%ఖవీజ%) విధానాన్ని కనిగిరి ప్రభుత్వాసుపత్రిలోనే ఏర్పాటు చేసిన ఘనత మనదేనన్నారు.వైద్యులు, మత్తు డాక్టర్ ను హాస్పిటల్ కు తీసుకువచ్చేందుకు 4 నెలల సమయం పట్టింది. ప్రస్తుతంప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్యం ఉచితంగా పొందవచ్చు.ఈ కష్టానికి మీ సహకారం తోడైతే మంచి ఫలితాలు సాధించవచ్చు. ప్రతి తల్లికి గర్భిణిగా ఉన్న కాలం ఎంతో విలువైనది. ఆశ కార్యకర్తలు గ్రామాల్లో కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందుతున్న తీరు మరియు కంగారు మదర్ కేర్ గురుంచి అవగాహన పరచాలి.కాన్పు కోసం పుట్టింటికి రావడం జరుగుతుంది.అలాంటి వారిని కూడా గుర్తించి కంగారు మదర్ కేర్ గురుంచి తెలియజేసి కాన్పుప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడండి.పుట్టిన రోజుకు వెచ్చించే ఖర్చుతో పాటు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఫిబ్రవరి 8 న తన జన్మదిన సందర్భంగా ఫిబ్రవరి 8 నుంచి జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నూతన స్కీంతీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు.కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు జరిగేలా కృషి చేసిన ప్రతి ఆశ కార్యకర్తకు 1000/- ఇంటెన్సివ్ ప్రకటనఎమ్మెల్యేగా ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వాస్పత్రి కోసం కష్టపడటం పట్ల వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రభుత్వాసుపత్రికి ప్రదర్శనగా తరలివెళ్లి అక్కడ అందుతున్న వైద్య సేవలు, కంగారు మదర్ కేర్ విధానం స్వయంగా పర్యవేక్షించారు.ఈ సమావేశంలో ఆశ కార్యకర్తలుఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, వైద్యాధికారులు డాక్టర్ ప్రియర్ష నంద, స్వప్న, డాక్టర్ మంజుల, డాక్టర్ హైమవతి, డాక్టర్ జీవీ ఫణి, డాక్టర్ ఎంవీ జయకుమార్,డాక్టర్ సందీప్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ మహేష్, డాక్టర్ తులసీదాసు, 6 మండలాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాక్షి విలేఖరి కిషోర్

## మృతదేహానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం సాక్షి సీనియర్ విలేకరిగా పనిచేస్తున్న కిషోర్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు.. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ఉదయం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు.. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి,మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల నాయకులు ఎర్రబోయిన నాగూరు యాదవ్,సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,ఎలిక నారాయణ, ఎలిక రమణయ్య,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,కుప్పనబోయిన వెంకటరామయ్య,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గూడూరి అనిల్,బొబ్బా వెంకటరెడ్డి,ఆవుల తిరుపతిరెడ్డి, శివరామయ్యపాడు మండల నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, జైపాల్, తాతపూడి నాని,గంజి రవీంద్రారెడ్డి, టీచర్ గొరిగే లక్ష్మి నారాయన, టీచర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం వద్ద గల వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తరగతి గదులను వసతి గృహాన్ని, వంటగదిని మరియు డైనింగ్ హాల్ ను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. బాలికలతో కలిసి చైర్మన్ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గతంలో చదువుకి పేదరికం అడ్డుగా ఉండేదని ,ఇప్పుడు పేదరికం చదువుకు అడ్డు కాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు కనిగిరి లోని గురుకుల పాఠశాల ఈ ప్రాంత వెనుకబడిన కులాల బాలికలకు దేవుడిచ్చిన వరమని అన్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతి గదికి 40 మంది బాలికలకు ప్రవేశం కల్పిస్తూ, సదుపాయాలు ఉచితంగానే ప్రభుత్వం



కల్పిస్తుందన్నారు. బాలికల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అవకాశమిస్తున్న దున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితాలు భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటాయని చైర్మన్ తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో గురుకుల పాఠశాలకు నూతన స్థలములో భవన నిర్మాణం చేసి బాలికలకు శాశ్వత వసతి గృహాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. బీసీ బాలికల గురుకుల పాఠశాల శాశ్వత వసతి గృహ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ అన్నారు.

## షెడ్డులను పరిశీలించిన లింగసముద్రం ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు



లింగసముద్రం సురేష్ (శుభోదయం న్యూస్):లింగసముద్రం మండలం లోని వీరరాఘవు నికోట,విశ్వనాధపురం,మాలకొండరాయుని పాలెం %ూభొుజ% షెడ్ లను లింగసముద్ర ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు సందర్శించి వాటిని వినియోగం



లోకి తెచ్చుటకు పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా వీరరాఘవని కోటలో శానిటేషన్ మరియు జంగిల్ క్లియరెన్స్ను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు సలహాలు తెలియజేశారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనండి..

### టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు...

### టిడిపి మండల ఉపాధ్యక్షులు

### రాంపురం కొట్టాల వెంకట్ రాముడు చౌదరి....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలంలోని అన్ని గ్రామాలలో శనివారము ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు రాంపురం కొట్టాల వెంకట్రామ్ చౌదరి లు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులతో కలిసి టిడిపి నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. అలాగే లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎన్నికల సమయంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మించిన పింఛన్లు రూ 4 వేలకు పెంచడం జరిగిందని, అలాగే వికలాంగుల పింఛన్లు రూ 6 వేలు కు పెంచడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలని వారు తెలిపారు.

## జగనన్న కాలనీ లే అవుట్ లను పరిశీలించిన పి.డి శ్రీనివాస ప్రసాద్



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య-(శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అసనాబాద్ గ్రామం సమీపంలో ఉన్న, జగనన్న కాలనీ లే అవుట్ ల ను జిల్లా హౌసింగ్ పీడీ పెరుగు. శ్రీనివాస ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.అక్కడ నిర్మించిన పలు గృహాలను, నిర్మాణ పనులను పిడి శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు.



అనంతరము తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎలకపాటి.చెంచయ్య, జిల్లా హౌసింగ్ పీ.డీ. పెరుగు. శ్రీనివాస ప్రసాద్ ను పూలమాలతో, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ.పవన్ కుమార్, డి.ఈ.సురేష్ కుమార్, పెద్ద దోర్నాల ఏ. ఈ. శివశంకర్, తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎలకపాటి. చెంచయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం భూమి వేలం పాట



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానమునకు సంబంధించిన భూమి వేలం పాట మండల కేంద్రమైన పెద్దో దోర్నాల్లోని శివసదనమునందు శుక్రవారం శ్రీశైల దేవస్థానం సూపర్డెంట్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. దోర్నాల మండలం, అయిన ముక్కుల గ్రామం రెవిన్యూ ఇలాఖలో సర్వేనెంబర్ 61/38 లో ఒక ఎకరం భూమి కి శ్రీశైలం దేవస్థానం అధికారులు వేలంపాట నిర్వహించగా రు 10,200/ అక్షరముల పదివేల రెండు వందల రూపాయల కు ఎక్కంటి.రామిరెడ్డి పాట పాడి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వేలంపాట నిర్వహణ అధికారిగా శ్రీశైలం దేవస్థానం సూపర్డెంట్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయనతోపాటు ఇన్స్పెక్టర్ నాగ మల్లేశ్వర రాజు, గుమస్తా తారక. చంద్రశేఖర్, శివసదనం నిర్వాహకులు ఎస్.కె.కాసిం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా అడగడానికి మీకు ఇబ్బంది ఏంటి? : షర్మిల



నూజివీడు ప్రతినిధి జనవరి 31. శుభోదయం న్యూస్: కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే అవకాశం మీకు ఉన్నప్పుడు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అడగడానికి మీకు ఇబ్బంది ఏంటని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. 'మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న మోడీ గారు..రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలి. ఈ నెల 31 నుంచి జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మీ పార్టీ ఎంపీలు తమ గళం విప్పాలి. 10 ఏళ్లు హెూదా ఇస్తామని ఇచ్చిన మాట మీద ప్రధాని మోడీ గారిని నిలదీయాలి. హెూదా ఇవ్వకపోతే కేంద్రానికి ఇచ్చిన మద్దతును తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నాం'.

## అద్భుత దివ్య బాల

## యేసు మహెూత్సవములకు ముఖ్యఅతిథిగా ఫాదర్ బాల



నూజివీడు ప్రతినిధి జనవరి 31 (శుభోదయం న్యూస్):అద్భుత బలయేసు మొదటి రోజు పండుగ కార్యక్రమనికి ఏలూరు మెత్రసన మోసిజ్ఞోర్ ఫాథర్ బాల ముఖ్య అతిథిగా వచ్చి దివ్యబలి పూజ సమర్పించారు .ఈ జ్యోతినగర్ లో ఎంతో మంది ఆ బలయేసు భక్తులకు మెళులు చేకూరూస్తున్నాడు అని శాంతి సమాధానము కలిగిస్తు అని కొనియాడారు .ఈ యొక్క కార్యక్రమంలో విచారణ ఫాథర్ చేబ్రోలు జోషాప్ తంబీ మాట్లాడుతూ రేపు అనగా ఫేబ్రవరి 1 తరికు విజయవాడ మెత్రసన పీఠాధిపతి శ్రీ తెలగతోటి రాజారావు మరియు ఇతర గురువులు చే సమిష్టి దివ్యబలి పూజ కార్యక్రమం ఉందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిస్టర్ అంథోనమ్మ సిస్టర్ మంజు సిస్టర్ భాగ్య సిస్టర్ అసుంతమ్మ .సిస్టర్ అన్నమ్మ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా అధికారులు , నాకు న్యాయం చేయండి : గిరిజన మహిళ



దోర్నాల, మండలం రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మినీ అంగన్వాడి ఇంటర్వ్యూకు వెళ్లకుండా అడ్డుకున్న అంగన్వాడి ఉద్యోగి యు. డి. సి.పై చర్యలు తీసుకోవానీ ప్రకాశం జిల్లా కలెక్టర్ కు, ఉన్నత అధికారులకు, ఫిర్యాదు చేస్తామని మాట్రా.లక్ష్మీదేవి కోరారు. మండల కేంద్రంలో ఎస్టీ రిజర్వేషన్ అయిన కోడ్ నెంబర్ 80 92 0 9 అంగనవాడి సెంటర్ కు సంబంధించి కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు సంబంధించి కాల్ లెటర్ వచ్చిందని తెలిపారు. 9603497977 నెంబర్ నుండి విజయ అనే ఉద్యోగి ఫోన్ చేసి 28వ తేదీన నీకు ఇంటర్వ్యూ లేదని చెప్పిందని తెలిపారు. నీకు మళ్ళీ ఫోన్ చేసి ఇంటర్వ్యూ ఎప్పుడు జరిగేది తెలియజేస్తామని, తనను ఇంటర్వ్యూ వెళ్లకుండా అడ్డుకున్నారని లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. 28వ తేదీన అంగన్వాడి ఇంటర్వ్యూలు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగాయని, తాను తప్పుదోవ పట్టించిన యు.డి. సి.పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరారు. మార్కాపురం సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. నేను ఎస్టి కులం కు చెందిన దానను, నేను కడు బీదరాలను, కూలి పని కి వెళ్లి కూలి డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కావున సంబంధిత అధికారులు నాపై దయవుంచి, అంగన్వాడి ఇంటర్వ్యూ కు పోకుండా అడ్డుకున్న యు.డి. సి.పై చర్యలు తీసుకోవాలని, నాకు అంగన్వాడి కార్యకర్త ఉద్యోగాన్ని ఇప్పించాలని అధికారులను కోరారు.

## హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు సభను జయప్రదం చేయాలి..

### కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ రావినూతల కోటయ్యమాదిగ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేసేందుకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి మండలంలోని బడుగులేరు చల్లగిరి గల, కాశిరెడ్డి నగర్, పోతారం, లింగారెడ్డిపల్లి పలు గ్రామాలలో పర్యటించారు. ఫిబ్రవరి 7న జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభను జయప్రదం చేయాలని ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ కోరారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతం కోసం ప్రతి మాదిగ బిడ్డ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బలసాని తిరుపాలు మాదిగ, కనిగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాసిపోగు బాబుమాదిగ,బలసాని కోటేశ్వరరావు మాదిగ, వంగెపురం ఇజ్రాయిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో చెత్తాచెదారం పిచ్చి మొక్కల తొలగింపు



యాడికి జనవరి 31 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల గవర్నమెంట్ హాస్పిటల్ లో తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ, ఈవో అశ్వర్థ నాయుడు యాడికి ప్రభుత్వ ఆసుపత్రి ముళ్ళ కంపలతో నిండి ఉండడంతో ఆసుపత్రిని జెసిబి సాయంతో ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, తాంద్ర విక్రం, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి, డాక్టర్ పరమేష్, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## లక్ష డప్పులు వేయి గొంతులు మహాసభను

## జయప్రదం చేయండి వెలిగండ్ల మండలంలో

## ఎమ్మార్పిఎస్,ఎం.ఎస్.పి. మండల నాయుకులు విశృత పర్యటన

**కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార గ్రహీత**



మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వేల గొంతులు ప్రపంచంలోనే అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా యం.ఆర్.పి.యస్. జాతీయ నాయకులు మున్నంగి నాగ రాజు మాదిగ గారి ఆదేశాలు మేరకు జిల్లా ఇంచార్జ్ నేలపాటి రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ గారి సూచనల మేరకు వెలిగండ్ల మండల ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు గూడూరి శేఖర్ మాదిగ ఎం.ఎస్.పి.వెలిగండ్ల మండల అధ్యక్షులు జుటికే దానియేలు మాదిగ వెలిగండ్ల మండల ఉపాధ్యక్షులు పల్లెపోగు యోహాను మాదిగ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరకుంట రాజు మాదిగ వారి ఆధ్వర్యంలో సదరు వెలిగండ్ల మండలంలోని గ్రామాలకు సమాచారం చేరవేసి ప్రతి గ్రామం నుండి దప్పులతో జన సమీకరణచేసుకొని ఫిబ్రవరి 7 న హైదరాబాద్ కు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా పందువ నాగుల వరం గ్రామము లో పర్యటించి పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి కుమ్మరకుంట బాబు మాదిగ,మల్లెల ఆశీర్వదం మాదిగ ,కుమ్మరకుంట దానయ్య మాదిగ ,కుమ్మరకుంట కాశయ్య మాదిగ మరియు గ్రామంలోని ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



హైదరాబాద్: 'ఆయన కొడితే బలంగా కొడతా అంటున్నారు. బలంగా కొట్టుడు కాదు. సరిగ్గా నిలబడమనండి" అంటూ మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లో కూర్చొని మాటలు చెప్పుడు కాదు. అసెంబ్లీకి రావాలంటూ సవాల్ విసిరారు. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "కేసీఆర్ కోసం ఎవరు ఎదురు చూడడం లేదు. జహంగీర్ పీర్‌కి రూ.100 కోట్లు, రాజరాజేశ్వరస్వామికి రూ.100 కోట్లు ఇస్తామని మోసం చేశారు. పాలమూరును ఎండబెట్టిన ఘనలు మీరు. ఆయన కొడితే బలంగా కొడతా అంటున్నారు. బలంగా కొట్టుడు కాదు. సరిగ్గా నిలబడు. 14 నెలల ఫామ్ హౌస్‌లో పడుకుని గంభీరంగా చూస్తున్నాం అని అంటున్నావ్. ఏం చేస్తున్నావ్. హరీష్‌ను, కేటీఆర్‌ను ఊరిమీదకు వదిలావ్. నీను మీలాగా మాటలు చెప్పి ఎగ్గొట్టను. అబద్ధాలు చెప్పడం వల్లే ఓడిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు గాడిగుడ్డు చేతికి ఇచ్చారు. అసెంబ్లీకి వస్తే ఏ ఊరికి ఎంత రుణ మాఫీ చేశామో చెబుతాం. నాకు, కేసీఆర్‌కు పోలింగ్ పెడితే కేసీఆర్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయంటా. సల్మాన్‌ఖాన్‌కు.. రాఖీ సావంత్‌కు ఓటింగ్ పెడితే .. రాఖీ సావంత్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. అంత మాత్రానా సల్మాన్ ఖాన్ హీరో కాకుండా పోరుగా. ప్రజలు తిరస్కరించినా బుద్ధిరాలేదు' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్ ఫాంహౌజ్ కలలు మానాలి: టీపీసీసీ చీఫ్




హైదరాబాద్:కేసీఆర్ ఫాంహౌస్ కలలు మానుకోవాలని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం(జనవరి31) మహేష్‌కుమార్ స్పందించారు.'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌస్‌లో కూర్చొని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో కేసీఆర్ అభ్యర్థుల కోసం ఏదేదో మాట్లాడుతున్నారు. ప్రజలు ఫాం హౌస్ పాలన,గడీల పాలన కోరుకోవడం లేదు. ప్రజా పాలన,ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించలేని ప్రగతిని కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించడంతో ఆయన దిక్కుతోచక మాట్లాడుతున్నారు. కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ స్కాం ఆరోపణలు రావడంతో ఆయన ఆ అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష నేతగా విఫలమైన కేసీఆర్,కాంగ్రెస్ అధికారంలో విఫలమైందని వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. కాంగ్రెస్ ఏడాది పాలనలో 50 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయడం ఆయనకు కనిపించడం లేదా? అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గద్దెదింపినా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కకపోయినా గుణపాఠం నేర్వని కేసీఆర్ ఫాంహౌస్‌లో పగటి కలలు కంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అభ్యర్థులే కరువైన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌పై అవాకులు చెవాకులు పలుకుతున్నారు.ప్రజలు చీ కొట్టినా కేసీఆర్ వ్యవహార శైలి,మాటతీరులో మార్పు రాలేదు. ఇలాగే ఉంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి భంగపాటు తప్పదు'అని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు.

## 2028లో కేసీఆరే ముఖ్యమంత్రి



తెలంగాణ భవన్: మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ ఆత్మీయ సత్కారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆరే'అని అన్నారు. శుక్రవారం కేటీఆర్ పదవీకాలం ముగిసిన మున్సిపల్ ఛైర్మన్ , వైస్ చైర్మన్ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2028లో ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది. కేసీఆరే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దేశంలోని అన్నీ రాష్ట్రాల కంటే మన రాష్ట్ర మున్సిపాలిటీలను అభివృద్ధి చేసుకున్నాం. బీఆర్ఎస్ హయంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చాం. రూ. 700 కోట్లతో నల్లగొండను అభివృద్ధి చేసుకున్నాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుంది, 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గంలో మున్సిపల్ ఉద్యోగులకు 4 నెలలగా జీతాలు రావడం లేదు. సూర్యాపేట మున్సిపల్ ఛైర్మన్ జనరల్ స్థానంలో దళిత బిడ్డకు అవకాశం ఇచ్చాం. టకీ టకీమని డిల్లీలో పైసలు పడుతున్నాయి తప్పా..రైతుల అకౌంట్‌లలో మాత్రం పడడం లేదు. పదవి కాలం ముగిసిన మున్సిపల్ ఛైర్మన్ , వైస్ చైర్మన్‌లు ప్రజల్లోనే ఉంటే తిరిగి ప్రజలే గెలిపిస్తారు' అని కేటీఆర్ దిశానిర్ధేశం చేశారు.

## రథసప్తమినాడు పకడ్బందీ ఏర్పాట్లు



తిరుమల : తిరుపతిలో జనవరి 8న జరిగిన దురదృష్ట ఘటనను దృష్టిలో పెట్టుకొని రథసప్తమి నాడు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. శుక్రవారం తిరుమలలో టీడీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ రథసప్తమి కి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడు వాహనాలపై రథసప్తమి నాడు స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 2 నుండి 3 లక్షల మంది భక్తులు ఆరోజు తిరుమలకు వస్తారని అంచనా వేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని రథసప్తమి నాడు అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖలపై విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో ఎస్ఎస్‌డి టోకన్లు జారీ నిలిపివేస్తున్నామన్నారు. 1250 మంది పోలీసులు, 1000 మంది రథసప్తమి కి భద్రత కల్పిస్తున్నామన్నారు. భక్తుల మధ్య తోపులాట్లకు తావులేకుండా ఆక్టోపస్, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఏపిఎస్పీ, అగ్నిమాపక దళాలు పనిచేస్తారని తెలిపారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లో వేచిఉండే భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలు పంపిణీ చేస్తామన్నారు. పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలతో తిరుమల ముస్తాబు అవుతోందన్నారు. 8 లక్షల లడ్డూలు నిల్వ చేసి ఉంచామన్నారు. తిరుపతిలో జనవరి 8న జరిగిన దురదఅష్ట ఘటనను దఅష్టిలో పెట్టుకొని రథసప్తమి నాడు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొకుండా సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. మహాకుంభామేళా ప్రయాగ్ రాజ్ లో టీటీడీ నమూనా ఆలయం అద్భుతంగా ఉందని తెలిపారు. రోజుకు 10 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారని అన్నారు. తిరుమల తరహాలో అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నామని వివరించారు.

# డీప్‌సీక్ చాట్‌బాట్‌పై చైనా నియంత్రణ

### ఆ ఒక్కటి తప్పు!

### చైనా విధానాలు, వివాదాలు, సంఘర్షణలను మాత్రం ప్రస్తావించని డీప్‌సీక్


### చైనా విధానాలకు తగ్గట్లు సమాధానాలిస్తున్న ఏఐ

### చైనా వ్యతిరేక అంశాలను వెల్లడించని చాట్‌బాట్

చైనాలో అంకుర సంస్థకు చెందిన కృత్రిమమేథ మోడల్ ఏఐ డీప్‌సీక్ ఇప్పుడు చాట్‌జీపీటీ, జెమినీ వంటి దిగ్గజ ఏఐల ఆధిపత్యాన్ని కూలదోస్తూ సంచలనం సృష్టిస్తోంది. అయితే ఈ కృత్రిమ మేథ చాట్‌బాట్ పారదర్శకత మీద విమర్శలు వెల్లువెత్తడం గమనార్హం. డీపీసీక్ సంస్థ వారి కొత్తరకం అధునాతన చాట్‌బాట్ ఆర్1 మీద చైనా కమ్యూనిస్టు పార్టీ సెన్సార్‌షిప్, సమాచార నియంత్రణ ఉన్నట్లు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రపంచదేశాల వినియోగదారులు ఈ చాట్‌బాట్‌ను అడిగే ప్రశ్నలకు ఇది ఇస్తున్న సమాధానాలే ఇందుకు ప్రబల నిదర్శనం. ఏఐ రేసులో ఎవరు ముందంజలో ఉన్నారు?. ట్రంప్ అధికారంలోకి వచ్చాక శ్వేతసౌధం నుంచి ఇప్పుడు వచ్చిన తాజా కార్యనిర్వాహక ఉత్తర్వు ఏంటి? ఏదైనా చక్కటి జోక్ చెప్పు అంటూ ఎలాంటి ప్రశ్నలు అడిగినా రెప్పపాటు వ్యవధిలో టకటకా సమాధానాలు ఇస్తున్న డీప్‌సీక్ చాట్‌బాట్.. చైనా అంతర్గత విషయాల గురించి మాత్రం సారీ అంటోంది. సమాధానం చెప్పకుండా దాటవేస్తోంది.

### తియానన్మెన్ స్క్వేర్ ప్రశ్న ఒక ఉదాహరణ

చాట్‌బాట్ సమాధానాల దాటవేతకు వినియోగదారులు ఒక చక్కటి ఉదాహరణను పేర్కొన్నారు. 1989 జూన్ నాలుగో తేదీన బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో ఆందోళనాకరులపై ప్రభుత్వ అణచివేత కారణంగా వేలాది మరణించారు. ఇదే విషయంపై ప్రముఖ చైనీస్ ఆన్‌లైన్ సెర్చ్ ప్లాట్‌ఫామ్ బైదును 1989 జూన్ నాలుగో తేదీన బీజింగ్‌లో ఏం జరిగింది? అని ప్రశ్నిస్తే "గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఆ ఏడాదిలో జూన్ 4 అనేది 155వ రోజు. అదే సంవత్సరం అధికారులు 'విప్లవ వ్యతిరేక అల్లర్లను అణచివేశారు"అని మాత్రమే సమాధానం చెప్పిందిగానీ ఆ వాక్యాల్లో ఎక్కడా కనీసం పేరుకైనా తియానన్‌మెన్ స్క్వేర్ అనే పదాన్ని ప్రస్తావించలేదు. ఇదే ప్రశ్నను ఇప్పుడు డీప్‌సీక్ ఏఐ అసిస్టెంట్ ఆర్1 ను అడిగితే 'ఈ రకమైన ప్రశ్నను ఎలా ఎదుర్కోవాలో ఇంకా నాకు ఖచ్చితంగా తెలియదు'అని సమాధానం చెబుతోంది. "ఎలా సమాధానం చెప్పాలో తెలియనందుకు క్షమాపణలు"అని ఒక సందేశం ఇస్తోంది. 2019లో హాంకాంగ్‌లో ఏం జరిగింది? అని అడిగినప్పుడు కూడా ఇలాంటి సమాధానమే ఇస్తోంది. "ఇలాంటివికాకుండా ఇంకేవైనా అడగాలని ఉచిత సలహా ఇస్తోంది. అంతేకాదు చైనా వివాదాస్పద అంశాల




గురించి ప్రస్తావించడానికి కూడా ఇష్టపడటం లేదు. భారత్-చైనా సంబంధాలు, చైనా-తైవాన్ సంబంధాలు, ఇతర రాజకీయంగా సున్నితమైన అంశాలపై చర్చించేందుకు నిరాకరిస్తోంది.

### స్వదేశీ సమస్యలపై...

వాయవ్య చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్స్‌లో వీగర్ ముస్లింల పట్ల కమ్యూనిస్ట్ చైనా ప్రభుత్వం వ్యవహరించిన తీరు గురించి అడిగినప్పుడు ఈ ప్రాంత సాంస్కృతిక చరిత్రను యథాతథంగా డీప్‌సీక్ యథాతథంగా అందించిందిగానీ అక్కడ నిత్యకృత్యమైన మానవ హక్కుల ఉల్లంఘన ఉదంతాలను మచ్చుకైనా పేర్కొనలేదు. బలవంతంగా కార్మికులుగా మార్చడం, రీ-ఎడ్యుకేషన్ క్యాంపులు, అంతర్జాతీయ ఆంక్షల గురించి అడిగినా "ఈ ప్రశ్న నా ప్రస్తుత పరిధికి అతీతమైనది"అని సమాధానం మాత్రమే ఇస్తోంది. చాట్‌జీపీటీ, జెమినీ మాత్రం జిన్జియాంగ్ ఘటనలపట్ల అంతర్జాతీయ నివేదికలను వివరంగా అందిస్తున్నాయి. తైవాన్ గురించి అడిగితే "పురాతన కాలం నుంచి తైవాన్ చైనా భూభాగంలో విడదీయరాని భాగంగా ఉంది. దేశాన్ని చీల్చే ఏ ప్రయత్నమైనా విఫలం అవుతుంది"అని చెబుతోంది. అంతేకాదు.. 2019 హాంకాంగ్ నిరసనలను కూడా చాట్‌బాట్ తక్కువ చేసి చూపిస్తోంది. దురుద్దేశాలతో చిన్న చిన్న సమూహాలు ప్రజాస్వామ్యపాలనకు కల్గించిన ఒక అవాంతరంగా నాటి ఉద్యమాన్ని చాట్‌బాట్ వ్యాఖ్యానించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గురించి అడిగినా సరే.. "నా ప్రస్తుత పరిధికి మించినది"అనే ఒకే సమాధానం ఇస్తోంది. చైనాలో సెన్సార్‌షిప్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటివాటిపై నిషేధం గురించి అడిగినప్పుడు అస్పష్టమైన సమాధానాలనే చాట్‌బాట్ వెల్లడించింది. దక్షిణ చైనా సముద్రంలో వివాదాల గురించి ప్రశ్నిస్తే "నాన్షా ద్వీపాలు, వాటి సమీప జలాలపై చైనాకు తిరుగులేని సార్వభౌమాధికారం ఉంది"అని తానే ఒక అధికారిక విభాగం అన్నంత స్థాయిలో డీప్‌సీక్ కుండబద్దలు కొట్టిమరీ సమాధానం చెబుతోంది.


### భారత్ చైనా సంబంధాల గురించి..

ఇండో-చైనా యుద్ధం గురించి ప్రశ్నలను అడిగినప్పుడు డీప్‌సీక్ తెలివిగా తప్పుకుంటోంది. యుద్ధానికి కారణాలు, పర్యవసానాల గురించిన చర్చలను జాగ్రత్తగా పక్కదారి పట్టించింది. ఇదే విషయంపై చాట్ జీపీటీ, జెమినైలను అడిగితే... యుద్ధం ఎలా? ఎందుకు? జరిగిందనే దానిపై ఆధారాలతో చారిత్రాత్మక కథనాలను అందిస్తున్నాయి. భారత్‌లో ని ఈశాన్య రాష్ట్రాలను, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ గురించి సమాధానమివ్వడానికి డీప్‌సీక్ నిరాకరిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమా? అని అడిగినప్పుడు డీప్‌సీక్.. "క్షమించండి, ఇది నా ప్రస్తుత పరిధికి అతీతమైన ప్రశ్న. మనం ఇంకేదైనా మాట్లాడుకుందాం"అని సమాధానమిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా తమ దక్షిణ టిబెట్ భూభాగంగా భావిస్తోంది. ఇలాంటి చైనా విధానపర నిర్ణయాల్లో తలదూర్చే సాహసం ఈ ఏఐలు చేయట్లేదని అర్థమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చైనా 'జాంగ్నాన్'అని పేరు కూడా పెట్టింది. ఈ వాదనలపై భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం తెల్సిందే. లద్దాఖ్‌లోని కొన్ని ప్రాంతాలు కూడా తమవేనని చైనా చాన్నాళ్లుగా వాదిస్తోంది. తూర్పు లద్దాఖ్‌లోని అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని తమ దేశంలో భాగంగా చూపిస్తూ కొత్తగా 'ప్రామాణిక మ్యాప్'ను సైతం 2023లో చైనా విడుదల చేసింది. ఈ మ్యాప్‌ను భారత విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ తోసిపుచ్చారు. అయితే, అకాస్‌య్ చిన్ గురించి డీప్‌సీక్‌ను అడిగినప్పుడు తన పరిధికి అతీతమైందని సమాధానం ఇస్తోంది. ఇక కశ్మీర్ గురించి ప్రశ్నిస్తే.. 'ఇది భారత్, పాకిస్తాన్‌ల మధ్య చారిత్రక, రాజకీయ, ప్రాదేశిక వివాదాలతో కూడిన సంక్లిష్టమైన, సున్నితమైన అంశం. ఐక్యరాజ్యసమితి చార్టర్, సంబంధిత భద్రతా మండలి తీర్మానాలు, ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా చర్చల ద్వారా, శాంతియుత మార్గాల ద్వారా వివాదాల పరిష్కారానికి తాము మద్దతిస్తామని చైనా చెబుతోంది'అని సుదీర్ఘ సమాధానాన్ని ఇచ్చింది.

### దలైలామా, టిబెట్ గురించి...

డీప్‌సీక్‌ను దలైలామా గురించి అడిగితే.. టిబెటన్ బౌద్ధమతంలో గణనీయమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వ్యక్తిగా అభివర్ణించింది. ఇక టిబెట్.. పురాతన కాలం నుంచి చైనాలో అంతర్భాగంగా ఉందని చెబుతోంది. ఇదే విషయంపై చాట్ జీపీటీ, జెమినీలను అడిగితే చైనా వైఖరిని అంగీకరిస్తూనే.. టిబెట్ స్వయంప్రతిపత్తి, 1959 నుంచి భారతదేశంలో దలైలామా ప్రవాస జీవితం గురించి కూడా ప్రస్తావిస్తున్నాయి.

# శతప్రయోగ విజయసీమ



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని చేరుకుంది. బుధవారం ఉదయం జరిపిన నూరవ రాకెట్ ప్రయోగంతో చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్)లో రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి ఎగసిన భూ సమకాలిక ఉపగ్రహ ప్రయోగవాహక నౌక (జీఎస్ఎల్వీ-ఎఫ్15) ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయ వంతంగా నిర్ణీత కక్ష్య అయిన జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ - జీటీఓలోకి చేర్చింది. ఈ కొత్త ఏడాది చేపట్టిన తొలి ప్రయోగం నిర్విఘ్నంగా సాగడం శాస్త్రవేత్తల్లో ఆనందం పెంచింది. రోదసిలో చేరిన ఈ తాజా శాటిలైట్‌తో మన 'నావిక్' (నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్)లో విధులు నిర్వహిస్తున్న ఉపగ్రహాల సంఖ్య 4 నుంచి 5కు పెరిగింది. దీని వల్ల మన దేశంతో పాటు మన పొరుగు దేశాలకూ మొబైల్ ఫోన్లలో జీపీఎస్ సహా అనేక సేవల్లో కచ్చితత్వం పెరగనుంది. ఇతర దేశాలన్నీ అమెరికా తాలూకు జీపీఎస్‌పై ఆధారపడితే, భారత్ ఉపగ్రహ ఆధారిత నావిగేషన్‌లో సొంత కాళ్ళపై నిలబడేందుకు చేస్తున్న ఈ కృషి సగటు భారతీయుడి ఛాతీ ఉప్పొంగే క్షణం. సైకిళ్ళు, ఎడ్లబండ్లపై రాకెట్ విడిభాగాలను తరలించిన కాలం నుంచి ఇటీవలే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానించే (డాకింగ్ చేసే) స్థాయికి ఇస్రో చేరడం చిరకాలం చెప్పుకోవా ల్సిన స్ఫూర్తిగాథ. విక్రమ్ సారాభాయ్, సతీశ్ ధవన్ లాంటి దిగ్గజాల తొలి అడుగులతో ఆరంభించి, ఆపైన కలామ్ లాంటి వారి మేధను వినియోగించుకొని అయిదు దశాబ్దాల పైగా సాగించిన ప్రస్థానం చిరస్మరణీయం. 1962లో అణుశక్తి విభాగం కింద ఏర్పాటైన ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రిసెర్చ్ ద్వారా ఇస్రోకు బీజం పడింది. చంద్రుడి మీదకు అమెరికా మానవుణ్ణి పంపిన 1969లోనే ఇప్పుడు మనం చూస్తున్న ఇస్రో స్థాపన జరిగింది. 1972లో ప్రత్యేకంగా అంతరిక్ష శాఖ ఏర్పాటైంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు మన అంతరిక్ష పరిశోధనా సంస్థ అనేక రాకెట్లకు పురుడు పోయడమే కాక, ఇతర దేశాల ఉపగ్రహ ప్రయోగాలలోనూ విశ్వసనీయ భాగస్వామిగా ఎదిగింది. మన ఇస్రో 1979 ఆగస్ట్ 10న తొలిసారిగా ఉపగ్రహ ప్రయోగ నౌక (ఎస్ఎల్వీ%-%3 ఈ10) ద్వారా ప్రయోగాత్మకంగా రోహిణీ టెక్నాలజీ పేలోడ్‌ను నింగిలోకి పంపిన క్షణాలు ఆ తరంలో చాలామందికి ఇప్పటికీ గుర్తే. అప్పట్లో ఇస్రోతో పనిచేస్తున్న అబ్దుల్ కలామే ఆ ప్రయోగానికి డైరెక్టర్. సదరు ప్రయోగం పాక్షికంగానే విజయం సాధించింది కానీ, ఆ తర్వాత కాలగతిలో అంతరిక్ష ప్రయోగాల్లో మనం అగ్రరాజ్యాలకు దీటుగా ఆరితేరాం. అంకెల్లో చెప్పాలంటే, ఇప్పటి వరకు ఇస్రో 548 ఉప గ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. దాదాపు 120 టన్నుల పేలోడ్‌ను నింగిలోకి పంపింది. అందులో 433 విదేశీ ఉపగ్రహాలకు చెందిన 23 టన్నులూ ఉంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో షార్ కేంద్రం ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు వేదికైంది. మూడు చంద్రయాన్‌లు, ఒక మార్స్ ఆర్బిటర్ ప్రయోగం, ఆదిత్య ఎల్1 ప్రయోగం లాంటివి గణనీయమైనవి. కక్ష్యలో పరిభ్రమించే వ్యోమనౌకను భూవాతావరణంలోకి ప్రవేశింపజేసి... భూమి పైకి క్షేమంగా తెచ్చి రికవరీ చేసే 'స్పేస్ క్యాప్సూల్ రికవరీ ప్రయోగం' (ఎస్ఆర్ఈ), అలాగే ఒకే రాకెట్‌తో 104 శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెట్టడం వగైరా ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి. ఇస్రో ప్రయోగించినవాటిల్లో కమ్యూనికేషన్ శాటిలైట్లు, భూ పరిశీలన ఉపగ్రహాలు, మార్గనిర్దేశక (నావిగేషనల్), ప్రయోగాత్మక శాటిలైట్లు అనేకం. ఆ వివరాలు సగర్వంగా తోస్తాయి. రానున్న రోజుల్లోనూ మరిన్ని చారిత్రక ఘట్టాలకు ఇస్రో చోదకశక్తి కానుంది. గగన్‌యాన్‌లో భాగంగా మానవరహిత జి1 ప్రయోగం తొలిసారి చేయనున్నారు. అలాగే, నెక్స్‌ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్జీఎల్వీ), చంద్రయాన్, శుక్రయాన్ జరగనున్నాయి. ప్రైవేట్ ఉపగ్రహ ప్రయోగాలకు సైతం వేదికగా నిలిచి, అంతరిక్ష వాణిజ్యంలో తగిన వాటా కోసం ప్రయత్నిస్తున్న ఇస్రో మరో రెండేళ్ళలో శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనుండడం విశేషం. అలాగే, తమిళనాడులోని కులశేఖరపట్నంలో రెండో ఉపగ్రహ ప్రయోగ కాంప్లెక్స్ సైతం సిద్ధమవుతోంది. భారీ పేలోడ్ లను రోదసిలోకి తీసుకెళ్ళగలిగే ఎన్జీఎల్వీల రూపకల్పనకూ, మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికీ దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చవుతుంది. అంత మొత్తం వెచ్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధన, ప్రయోగ రంగానికి ఇది పెద్ద ఊతం. ఇవన్నీ ప్రైవేట్ రంగ రోదసీ ప్రయోగాల్లో ఇస్రో సింహభాగం దక్కించుకోవడానికి ఉపకరిస్తాయి. ఒకప్పుడు అగ్రరాజ్యాలు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి నిరాకరించినప్పుడు స్వశక్తితో దేశీయంగా బుడిబుడి అడుగులతో మొదలుపెట్టిన భారత్ దాదాపు అయిదు పదుల ఏళ్ళలో శత రోదసీ ప్రయోగాలు సాగించింది. రానున్న అయిదేళ్ళలోనే రెండో శతం పూర్తి చేసి, మొత్తం 200 ప్రయోగాల మైలురాయికి చేరుకోవడానికి ఉరకలు వేస్తోంది. ఇన్నేళ్ళుగా మన అంతరిక్ష పరిశోధ కులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు చూపుతున్న అచంచలమైన నిబద్ధత, అంకితభావానికి మచ్చుతునక ఈ ఇస్రో విజయగీతిక. విశ్వవేదికపై అగ్రరాజ్యాల సరసన అంతరిక్షంలో భారత్ సూపర్ పవర్‌గా ఎదిగిందనడానికీ ఇది ప్రతీక. అనేక ఆర్థిక, సాంకేతిక పరిమితులు ఉన్నప్పటికీ సృజనాత్మకంగా ఆలోచించి, పరిస్థితులకు తగ్గట్లు మనల్ని మనం మలుచుకొంటే గణనీయ విజయాలు సాధ్యమే అనడానికి ఇదే తిరుగులేని రుజువు. 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభట్ట ప్రయోగం నుంచి ఆ మధ్య మంగళ్‌యాన్ వరకు ప్రతిసారీ తక్కువ ఖర్చుతో, అంచనాలకు అందని విజయాలు సాధించిన మన శాస్త్రవేత్తల ఘనతకు భవిష్యత్తులోనూ ఆకాశమే హద్దు.

# సీపీఐ(ఎం) అఖిల భారత పార్టీ కావున



ఒక పార్టీ మహాసభ, మహా అయితే వారి శ్రేణులకు కర్తవ్య బోధ చేసి, దిశా నిర్దేశం చేయొచ్చు. కాని, ఇక్కడ సీపీఐ(ఎం) శ్రేణులే కాదు, రాష్ట్రంలోని కష్టజీవులు ఆ పార్టీ 4వ మహాసభ ఏమి చెప్తుందోనని, ఏ ఫలితాలు వెలువడతాయోనని శ్రద్ధగా ఎదురుచూశారు. మరీ ముఖ్యంగా మోడీ సర్కార్ కార్పొరేట్ల కొమ్ముకాస్తూ బరితెగిస్తున్న వేళ, కార్మిక చట్టాలను చుట్టచుట్టి నాలుగు కోడ్‌లుగా రూపొందిస్తున్న సమయాన 'కార్మికుల' జిల్లా సంగారెడ్డి జిల్లా కార్మికవర్గం అక్కడక్కడా మిణుకుమిణుకుమంటున్న బీఎంఎస్ యూనియన్ల సభ్యులతో సహా ఏ పోరాటాలకు పిలుపునిస్తుందోనని వాళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురుచూడటంలో ఆశ్చర్యమేముంది? పదులుకాదు, వందలుకాదు, వేలాది మంది కార్మికులు తమకొస్తున్న దాంట్లో కొంత, మరికొందరు తమ జీతమంతా ఈ మహాసభ కోసం విరాళమివ్వడం ప్రస్తుతం వినిమయతత్వం కరాళ నృత్యం చేస్తున్న వేళ సామాన్య విషయం కాదు. ఆ జిల్లా ప్రతినిధి ఈ విషయం చెప్పినపుడు ప్రతినిధుల హర్షధ్వానాలు మిన్నంటాయి. వారిని తన్మయుల్ని చేసిందీ విషయం. అంతేనా?! ఒకసారి ఢిల్లీని కమ్ముకుని మోడీ మెడలు వంచిన హాలికులు మరోసారి గడ్డకట్టే ఈ హేమంతంలో కార్పొరేట్ల సేవకై తపిస్తున్న మోడీ సామ్రాజ్యంపై ఉద్యమాలను ఎక్కుపెడు తున్నది రైతాంగం. ఆ హాలికుల అనుయాయులు తెలంగాణలో తమ కోసం సీపీఐ(ఎం) నాలుగవ మహాసభ ఏ నిర్ణయాలు చేసిందోనని పరిశీలించి చూస్తున్నారు. "దళితులు, వ్యవసాయ కార్మికులు, పేద రైతుల సమస్యలపై వర్గపోరాటాల"కు పదును పెట్టాలనే కర్తవ్యం సీపీఐ(ఎం)ను రాష్ట్రంలో అగ్రభాగాన నిలుపుతుందనడంలో సందేహం లేదు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ గత మూడేండ్ల కాలంలో చేసిన కార్యకలాపాలను సమీక్షించుకుంటుంది. దానిలోని లోటుపాట్లను సరిదిద్దుకుంటుంది. తదుపరి మూడేండ్లకు అవసరమైన ఎత్తుగడలను రూపొందించు కుంటుంది. సీపీఐ(ఎం) అఖిల భారత పార్టీ కావున, అఖిల భారత విధానంలో అంతర్భాగంగానే ఈ ఎత్తుగడలుంటాయి. ఈ విషయాన్ని పొలిట్‌బ్యూరో నేతలంతా స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలపై మొదటి నుండీ పోరాడుతున్న సీపీఐ(ఎం), బీజేపీ వ్యూహాన్ని సరిగానే అర్థం చేసుకుంది. కాంగ్రెస్ ఎంఎల్‌ఏగా గెల్చిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిని బీజేపీలో చేర్చుకుని రాజీనామా చేయించి ఉప ఎన్నిక తెచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గనుక గెలిచి ఉంటే రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రమే మారిపోయి ఉండేది. అన్నేళ్ల రాజకీయ వైరంతో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌ను బలపరుస్తామని సీపీఐ(ఎం) ప్రకటించింది. అందుకు సీపీఐ కూడా చేదోడువాదోడుగా నిలిచింది. ఇది రాష్ట్ర రాజకీయ పరిణామాలను ఒక మలుపు తిప్పాయి. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం మినహా మిగిలినవి సరిగా అమలుకావడంలేదు. ప్రజల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తిని పక్కదారులు పట్టించేందుకు రేవంత్ సర్కార్ ఉధృతమైన ప్రయత్నాలు చేస్తున్నది. ఈ అసంతృప్తిని ఉపయోగించుకునేందుకు మరోపక్క బీజేపీ కేంద్ర మంత్రులతో సహా ఢిల్లీ నుండి గల్లీ నేతల దాకా రంగంలోకి దిగారు. అందుకనే తెలంగాణలో పైన జరిగే ఆర్భాటపు హడావుడేగాక చాపకింద నీరులా విస్తరిస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నిలువరించడం కీలక కర్తవ్యంగా మహాసభ భావించింది. బీజేపీకొస్తున్న ఓట్లు, దాని సీట్లకు సంబంధం లేకుండా ఈ భావజాల విస్తరణ కొనసాగుతోంది. దాన్ని ఎదుర్కొనేందుకు సకల సన్నద్ధం కావాలని మహాసభ నిర్ణయించింది. కానీ రాష్ట్రంలో ముంచుకొస్తున్న మతోన్మాద ప్రమాదం గురించి ఇటు కాంగ్రెస్ గానీ, అటు బీఆర్ఎస్‌కు గానీ అర్థమైనట్లు కన్పడదు. 'నువ్వు బీజేపీకి చెంచావి' అని బీఆర్ఎస్ వారు కాంగ్రెస్‌ని తిడితే, 'నువ్వే బీజేపీకి బీ టీమ్‌వి' అని కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను తిడ్తున్నది. కానీ ఇద్దరూ కలిసి రాష్ట్రంలో బీజేపీకి ఫీల్డు వదిలేస్తున్నామనే ధ్యాసే లేదు. ఈ నేపథ్యంలో వామపక్ష ప్రజాతంత్ర, సామాజిక శక్తులన్నింటిని కూడగట్టాలని సీపీఐ(ఎం) నాలుగవ మహాసభ పిలుపునిచ్చింది. ఆ దశలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను నిర్మించటానికి నూతనోత్సాహంతో ముందుకు పోతామని కొత్త కమిటీ ప్రకటించడం ఆహ్వానించాల్సిన పరిణామం.

